కథానిక:

కీర్తికాముడు

శ్రీ కాళీపట్నపు రామారావు

అసలు వెంకయ్యనాయుడిగారి వంశమే అట్టిది. వారి పితామహ ప్రపితామహుల దగ్గర్నుంచి కూడా వస్నె కెక్కుతూ వచ్చింది. వారి ప్రపితామహుని కాలంలో ఇంటప్రవేశించిన కీర్తికాంత మూడుతరాలవరకూ ఆయింట నిలచిపోయింది.

అయితే నేడాయింట ఆమెఉనికి కొనరాదేమీ అంటే అది శుద్ధ తెలివి తక్కువ ప్రశ్న. కనకకాంతులచే ఆకర్షింపబడిన కాంత కలకాలం నిలువలేదనడం తెలివి తక్కువ కాదూ?

వెంకయ్యనాయుడిగారిఆస్తి యేమీ తక్కువది కాదు. నలభై యకరాల ఆసామీ. కాని అంత ఆస్తీ హారతికర్పూరంలా హరించుకపోయింది, ఎందుచేతా అంటే చెప్పలేం.

నాయుడు ఒక దూబరా మనిషీ ఒక అజ్ఞానీ ఒక అప్రయోజకుడూ కాదు. అతను పెట్టిన ఖర్చుల్లో ఒక్కటి కూడా దూబరా అని ఋజువు చెయ్యలేం.

ఆయనకు వినడానికి చెవులు వచ్చిన దగ్గర నుంచీ ఒకే ఒక సుభాషితం కొన్ని లక్షలసార్లు విన్నాడు. కబుర్లలో, కథలలో, కావ్యాలలో పద్యాలలో సర్వపుణ్యగ్రంథాలలో - ఒకేఒక సుభాషితం-వింటూ వచ్చాడు. తను చదువుకోక పోయినా అనేకవందలసార్లు తిమ్మన్నశాస్త్రిలు తన యెదరుగా చదవడం చేత చివరికా 'కారే రాజులు......' అనే పద్యం తనకు కంఠతా వచ్చేసిందికూడా. అందుచేతే నాయుడు ఈ ఆలుబిడ్డలనూ తనువునూ నమ్మకోకుండా ఒక్క యశాన్నిమాత్రమే నమ్మేడు.

నాయుడు గారింటికి భట్రాజులు వచ్చేవారు. ఆయన కీర్తికాంత సౌందర్యాన్నీ లావణ్యాన్నీ ఒకటో రెండో పద్యాల్లో వర్ణించేవారు; అయిదో పదో జేబులో వేసుక వెళ్లేవారు. గంగిరెద్దులువచ్చేవి. ప్రభువు వారికి దండం పెట్టేవి. ఒకటోరెండోభేషైన పంచలు మూపుమీద వేసుకపోయేవి. గారడి వాళ్లు ఈకె వాళ్లూ వచ్చేవారు. నాయుడుగారి పేరు చెప్పి 'ఢోలు' కొట్టేవారు-ఒస్......యిలా నాడూ నేడూ వచ్చిపోయేవారే కాక ఆశ్రితులూ హితులూ పురోహితులూ మొదలై నిత్యుల సంఖ్యకూ లోటు ఉండేది కాదు.

అయితే కొంత మందీ - తమ్మన్నశాస్త్రి అన్నట్టు - 'నాయునియశఃసంపాదన, కన్ను కుట్టడంవల్ల' కాబోలు 'దాన ధర్మాలంటూ అనవసరంగా దూబరా ఖర్చుచేస్తాడు' అని ప్రచారం చేయసాగారు. కొంత మంది నిజమైన శ్రేయోభిలాషుల్లా నాయుని యెదుట బడి మందలించాలని చూశారు కూడా. కాని కర్ణుడూ శిబీమాంధాతా రఘువూ మొదలైన కల్పవృక్షాలు పుట్టిన పుణ్యభూమిలో పుట్టినవాడు నాయుడు. తను ఎంత సామాన్యపు రైతు అయితే యేం - సకలాగమ శాస్త్రాలూ సర్వభూమీసురులూ ఏకగ్రీవంగా ప్రకటించిన మానవలక్ష్యాన్ని ఈ మూర్ఖులు ఎంత ఖండించినా తను నమ్మతాడా? అందుచేతే వాళ్ళమాటలు పెడచెవిని బెట్టి తన కార్యం తాను చేసుకపోసాగాడు.

నాయుడు ఈ విధంగా ఖర్చు విషయంలోనే కాకుండా గణన విషయంలో కూడా యేమీ అశ్రద్ధ చెయ్యలేదు. అతని వ్యవసాయం, వ్యవహారాలు ఆదిగా గల విషయాల్లో లక్ష్మి అనుగ్రహం కోసరం అతను ఇవ్వని దానాలూ చేయని వ్రతాలూ ఒనరించిన జాతరలూ లేవు. ఏ పామరుడైనా ఇట్టి విషయాల గురించి కదుపుతే నాయుడనేవాడు—

"అయ్యా! నే నొక మాటడుగుతాను చెపతా? నువ్వు యవశాయం సేస్తున్నావ్, యేం జేస్తున్నావ్! మొదట గెత్తాలకనీ చెరువుమన్నుకనీ బోలెడు డబ్బు యయంజేసి సతుప్సారం సేస్తావ్! చింతగింజల్లాటి యిత్తనాలు భూమిల జల్లేస్తున్నవ్! గాబుతీతకనీ, గొప్పు తవ్వకనీ, చేనుకోతకనీ మల్లా గింజ లింటికొచ్చిన వరకూ బోలెడు మదు పెడతవ్. నీటికనీ కాపుకనీ యెండనక వానవక పగలనక రాతిరనక బోలెడు శ్రతపడతవ్? ఇదంతెందుకూ? పండుద్దనేనా పండక పోతేం జేస్తావ్ ...... ఏం మాటాడవు? అదటున్నీ, నువ్వీ శ్రవదవాదులన్నీ పడకపోతే ముక్యంగా అసలు పండుర్దా...... ఈ యేల మదు పెడతావేవో. రేపు తింటావేవో. ఈ యేల భూమి లేసిన మదుపు తిరి గొస్తదాఅని గాదెల మూతులు కట్టుకూకుంటే నీకదే దక్కుడు! మల్లా కొత్త గింజలు రావడమంటుండదు. అంతే...

ఈ 'శుక' వాక్యాలు విని చుట్టూ ఉండే బృందం ఓహో అంటూ తలూపుతుంది. కదిపినవాడు మరి కిక్కురుమనడు. ఆతర్వాత కూడా నాయుడు విబుధవరులవలన విన్నంత...... వరకూ ఇదేవిధంగా మరికొంత తేటపడుస్తారు.

అయితే నాయుడు ఈ విధంగా ఆదాయ వ్యయాల రెండింటా శాస్త్ర ప్రోక్తంగా నడుచుకుంటూ వుంటే అతన్ని దరిద్రం యెలా ఆవహించిందీ అంటే అదే తెలుసుకోవలసింది. నాయుడు యెంత పురాణ శ్రవణ ప్రియుడూ, గీతరాగుడూ అయినా సోమరిపోతుగామాత్రం మారలేదు. నలభైయకరాల భూమీ పాలేర్ల సహాయంతో స్వంతంగానే సాగుచేసేవాడు. అయితే మరెలా అయ్యిందీ అంటే అదే తెలియరాదు.

ఏమైనా, జరగింది యిదీ—

వెంకయ్య నాయుడు నడుంకట్టి జీవితంలో ప్రవేశించే సరికి అప్పటి కప్పుడే రూపాయల పలుకులబడి మోచ్చడం దినుసుపలుకు బడితగ్గడం ఆరంభ మయ్యింది. చాలా మంది అప్పుడే దినుసుకు బదులు రూపాయలు నిలువ చెయ్యడం అరంభించారు. కాని వెంకయ్యనాయుడు తల్లి బ్రతికున్నంతకాలం ఆ యింట్లో కొత్త మార్పులకు చోటు లేక పోవడం వల్లనో, లేక వెంకయ్య నాయుడికే మార్పుమీద ఆసక్తి లేక పోవడం వల్లనో ఆయింట్లో రూపాయలు తగినంత రాజ్యం సంపాదించుకో లేక పోయాయి. పాతిక యకరాల పల్లం పదిహేనెకరాల మెట్టా పరంపరాగతమైన పశుసంపదా కలిగిన ఆయింటిలో రూపాయలు చొరడానికి అవకాశం లేకపోయిందంటే అందులో వింత ఏమీ లేదు. జీవితానికి కావలసిన వన్నీ భూమినుంచి భూజన్యముల నుంచీ గోవునుంచీ పుష్కలంగా లభ్యమౌతూ వచ్చేవి. తినగలిగినంత తిని పెట్టగలిగినంత పెట్టి దానం చెయ్యగలిగినంత దానం చేసేవారు. ఇంకా అక్కడికీ మిగిల్తే బంగారం రూపం ధరించి గృహలక్ష్మి శరీరాన్నాశ్రయించేది.

ఆ యింట్లో మొట్ట మొదటి సారిగా రూపాయల అవసరం వచ్చిన సందర్భం— రామినాయుడి నీటిబట్టె తగువు. వెంకయ్యనాయుడు సాత్వికుడే కాని, తమ్మన్నశాస్త్రులు ఉపమించినట్టు— దర్మరాజు వంటివాడు. కోపం వస్తే అతణ్ణి పట్టగలిగేవారు లేరంటారు. తనుమగవాడనే నగ్నసత్యాన్ని ఋజువు చేసుకోడానికి సుమారు నలభై యాభై దృఢకాయాలనుండి రక్తధారలు పారించి రెండు వేల రూపాయలవరకూ విరజిమ్మాడు. చివరకు తను మొగవాడని అనిపించుకున్నాడు. కాని అదే ఆ యింటిలో రూపాయలు ప్రవేశించడానికి గాను మొట్టమొదటిసారి ఏర్పడిన అదను.

అదిలగాయితూ అట్టివే చిన్న చిన్న వ్యవహారాలలో నైతేనేం వరసగా నలుగు రాడ పిల్లల పెళ్లిళ్ళకైతేనేం రూపాయల అవసరాలు పడ్డాయి. రూపాయిలు వచ్చాయికూడా. చివరకు ఈ రూపాయిలే కొత్త విల్లువ ప్రాత నీటిచుక్కలను కూడా కొట్టుక పోయినట్టు కొట్టుక పోయాయి.

నీటి బట్టె దగ్గర మగతనపు ప్రదర్శనాలు జరిగిన రాత్రినాయుడిగారి మండువాలో ఆత్మతగాత్రాలతోనే నలుగురూ ప్రోగయి అనంతరకర్తవ్యంగురించి సమాలోచనలు ప్రారంభించారు. తెల్లవారు జామునే పట్నంపోయి ఫిర్యాదు చేద్దామనే ప్రాతిపదిక అనుయాయుల్లో అధిక సంఖ్యాకులచే బలపరుపబడింది. కాని ఫిర్యాదు చెయ్యటం మగసిరికి లోపమని నాయుడు కొట్టి పారేశాడు. వాళ్లే ఫిర్యాదు చేస్తే కాచుకోవటానికి అనవసరంగా చాలా డబ్బైపోతుందని హెచ్చరించారు. ఇందులో తను ఫకీరైపోయినా లక్ష్యం లేదన్నాడు నాయుడు. నలుగురూ నాలుగు విధాలా నచ్చచెప్ప ప్రయత్నించి విఫలులై నీ ఖర్మం అంటూ ఊరుకున్నారు. మూడోనాడే ఖర్మం అగపడింది కూడా. నిర్బంధ పత్రాలతో పోలీసులు దిగబడ్డారు.

అయితే ముందురాత్రే యీ వైనం తెలిసి ఉండడంచేత నాయుడు కొంతవరకూ జాగ్రత పడకలిగాడు. పొరుగూరునుంచి ధర్మారావు పట్నాయుకు కబుర్లమీద తెప్పించి మంత్రాంగం సాగించాడు. అతని మంత్రాంగం ప్రకారం వెంటనే అయిదు వందల రూపాయలు నిమిషాల మీద పుట్టించవలసి వచ్చింది. ఇంట్లో దినుసు తప్ప రూపాయలు నిలవ చెయ్యటం ఎరుగని వెంకయ్యనాయుడు షాహుకారుకు కబురుపంపి రూపాయలు తెప్పించాడు.

అప్పటికి కార్యం ఒడ్డెక్కింది. తర్వాత సంవత్సరంవరకూ కోర్టులకూ కచేరీలకూ తిరగడంలో అప్పు సర్దుబాటు కాకపోవడం పోగా, ప్లీడర్లకనీ, సాక్షులకనీ రానుపోను రైలు ఖర్చులకనీ, వ్యాజ్యం గెలిపించే నిమిత్తం రామాయణది పురాణపరనాలకనీ, పిదప శత్రుపరాభవా నందప్రదర్శనకై ఏర్పాటు చేసిన వీథి భాగవతంకనీ, మొత్తం రెండువేల వరకూ ఆ అప్పు డేకిరింది. ఆ తంటా లేవో తీరాక వ్యవహారమంతా డిక్కసారే తెగనార్చ వచ్చంటూ అయినకాడికి అప్పుజేస్తూ వచ్చాడు.

సంవత్సరం ఆఖరుకు అసలు ఫాయిదాలు యిరవైరెండు వంద లయ్యింది.

అప్పుడైనా అప్పు తెగనరుక్కుని ఉంటే కథ ఎలా ఉండేదో—కాని ఇక్కడ కూడా అతని మగసిరి— అతని నిష్కళంక కీర్తి— ఒప్పిందికాదు. వ్యాజ్యం కోసరం ఆడదాని ఒంటిమీద నగలు తీసాడని కాని, తండ్రి తాతలు గడించిన చెక్కలు అమ్మకున్నాడని కాని లోకులు అనుకోడాన్ని ఆ యశఃకాముడు భరించలేడు. అందుచేత రహస్యంగా ఉంటూ వచ్చిన అప్పును రహస్యంగానే ఉంచి పంట మీద ఏటేటా కొంత తీర్మానం చేదామని నిశ్చయించుకున్నాడు.

అయితే గరిశ ధాన్యం ముప్ఫైలూ నలభైలూ పాడే రూపాయల కరువు రోజుల్లో సంవత్సరానికి ఏ పదిపన్నెండు గరిశలో పండించే రైతు రెండువేల రూపాయలు అప్పు పంటమీద తీర్చడానికి నిశ్చయించాడంటే—అ దెంతవరకూ సాధ్య మనేది సువిదితం.

నాయుడు ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నం చేశాడు కాని అతని కీర్తితార దీని కూడా ఎదురయ్యింది.

ఒకసారి ఒక బ్రాహ్మణ పండితుడు వార్షికాలు వసూలుకు వచ్చాడు. అతనికి ప్రతియేటా ఒక పంచల చాపు ఇవ్వడం మామూలు. నాయుడా యేడాది ఖరీదు కాస్త తగ్గించి ముతక చాపు ఈయబోయాడు. పండితుడు ఒక్కడా బు తక్క తక్కిన హంగామా విషయంలో కోపం వచ్చిన క్రొత్తల్లుడికన్నా ఏ విధానా తీసిపోలేదు. అన్నాడు.

"నాయుడిగారికి నామీద ఇంత ఆగ్రహం ఏల కలగాలో, నన్నింతలా చెప్పతో ఏల కొట్టాలో తెలియదు. నేను గతపాతిక సంవత్సరాలై 'గొర్లె' వారి బట్ట కట్టి సభల్లోకివెళ్తున్నాను.

(20-వ పేజీ చూడుడు)

మంచి బహుమతి గెలుచుటకు క్రొత్త అవకాశము. ఒకటి రెండు తప్పుల పోటీదార్లకు గూడ 100 కంటె ఎక్కువ అదనపు బహుమతులు యివ్వబడును. ప్రవేశరుసుము: ఎంట్రీ 1-కి రు. 0-8-0 3 ఎంట్రీలు రు. 1/-



(గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 988)

గెలుపుసులభము. ఇపుడే మొదలు పెట్టండి.

మొదటి బహుమతి | రు. 5,000
రన్నర్స్అప్ రు. 5,000
ఎక్కువ ఎంట్రీలు పంపినవారు రు. 1,000
మొదటిబహుమతిగెలిచిన ప్రతివారికి రు. 100/-ఛ అదనము.

ముగింపు తేది: 16 జూలై 1949. ఫలితములు · 27 జూలై 1949.

కాంపిటీషన్ నెం. JY-1.

21

ఇచట ఆరు గడు లున్నవి. 1 మొదలు 6 వరకు అంకెలను వాటిలో వాడి మొత్తము 21 వచ్చునట్లు చేయ్యవలెను. సరైనసొల్యూషను సీల్డు కవరులో కొచ్చిన్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్, మద్రాసునందు డిపాజిటు చేయబడినది, సాదా కాగితంమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. మణియార్డరు రశీదులు గాని యిండియన్ పోస్టల్ ఆర్డర్లు గాని ఎంట్రీలతో పంపవలెను. అన్నివిషయములలో శక్రటరీ తీర్పు ఖాయం. న్యాయబద్ధము. (రు 15,000/-లకు తక్కువ వచ్చినయెడల, బహుమతి మొత్తములు దామాయిషాగా పంచబడును.) మీ పేరు, అడ్రెసు, విడి అక్షరములలో, యింగ్లీషులో వ్రాసి ఎంట్రీలు దిగువ అడ్రెసుకు పంపండి.

భాగ్యదీపం ఆఫీసు,

55, నల్లన్న మొదలి వీధి, రాయపేట, మదరాసు- 14.

నోటు: గెలుపుదార్ల జాబితాకు రు 0-2-0 ల పోస్టు బిళ్ల అదనంగా పంపవలెను.

కీర్తికాముడు

(11-వ పేజీ తరువాయి)

ఈశాడు యీ మతక పంచలు కట్టుకొని "యే ట్టా రే మతకచాపు బాబూ?" అని అంటే తను పేరు చెప్పి తను దాతృత్వానికి లేని మచ్చ తేవడం నాచేత కాదు..."

ధోరణి యిలా వెళ్లేసరికి నాయుడుగారి నోట్లో వచ్చి పెలక్కొయ పడింది. వచ్చిన ట్టా షాలీడు దగ్గరికి పంపి మరొక క్రొత్త పంచల చాపు యిచ్చుకున్నాడు.

ఈ విధంగా ఆ పండితుడే కాదు— తదితర బ్రాహ్మణుకపు జట్టు, ఆడపడుచులూ అక్కచెల్లెలూ, అల్లుళ్లూ, పాలేర్లూ, చాకట్లూ మంగళ్లూ— ఎవరికి తగ్గిస్తే వారికే కోపం వచ్చేది. హఠం వేసుక్కూర్చుని తమకు రావల సింది వచ్చిందాకా సత్యాగ్రహం చేసి వెండుకు పోయేవారు. తను ఆర్థిక పరిస్థితుల్లో వచ్చిన మార్పు వాళ్లకు చెప్పుకొని ఇప్పటి కిలా పుచ్చు కొండని చెప్పడం నాయుడిగారికి చాత నయ్యేది కాదు.

చెప్పవచ్చేది—చివరి కేవిధం వానూ అతని ఖర్చు తగ్గించటానికి సాధ్య మవలేదు. యేటా మిగిలే కొస్త ఆదాయం వడ్డీక్రింద జమ కడుతూ; ఏం చెయ్యడానికీ తోచక పోవడం వల్లనో, లేక 'ఇలబైబై యెకరాల చెక్కా, నూరు తులాల తోట్ఠా' ఉన్నాయనే ధైర్యంవల్లనో అప్పు మాత్రం అలానే వుంచేశాడు. కాని మూడేళ్లలో పెద్ద కూతురుపెళ్లికోసరం మరోకసారి తీసు కున్న వెయ్యి రూపాయిలూ, వరుసగా రెండేళ్లు పంట నష్టం ఫలితంగా అసలుతో కలసిన వడ్డీ— తడిసి మోపెడై మొత్తం దగ్గర దగ్గర నాలుగు వేలనే సరికి క్రమంగా అత్నిని భయం ఆవ హించ సాగింది. అయినా ఆ కీర్తికాముకుడు యెలానో ధైర్యం చిక్కబట్టి తాత తండ్రులు గడించి వదిలిని ఆస్తిని,అఖండంగా రక్షించు కుంటూ మరొక మూడేళ్లు గడప గలిగాడు. అయితే పద్దు మొత్తం ఏడేళ్లలో రెండుసార్లు త్రిప్పి వ్రాయబడింది. పైగా రెండవ కూతురు పెళ్లికి మరొక ఎనిమిది వందలు అప్పుకూడా అయింది.

ఏమైతే యేం-చివరకు ఎనిమిదవ యేటి ప్రారం భంలో మాత్రం నాయుడుగారు కీర్తి కాంత కౌగిలి బాయక తప్పిందికాదు.

నాయుడికి అప్పు పెడుతూ వచ్చిన షాహుకారు క్రమంగా అభివృద్ధి చెంది, మూడు లు సంపాదించ గలిగే తాహతు కలిగాక, ఒక శుభ ముహూర్తాన ధర్మారావు పట్నాయుక్కుయింటికి ఒక బుట్టెడు మామిడి పళ్లూ ఒక టజను కొబ్బరి కాయలూ పట్టించుకొని వెళ్లాడు. మంత్రాంగం సుముఖంగా జరిగిపోయింది.

మూడవనాడు ధర్మారావు పట్నాయక్కు నాయుడిగారితో రహస్య సంప్రదింపులు జరిగిం చడం, వారం రోజులనాడు పోస్టుమేన్ నాయుడి గారికి రిజిస్టరునోటీసు బట్వాడా చెయ్యడం కూడా జరిగాయి.

చివరకు వ్యవహారం వీథినపడింది. పెద్దలంతా కలుగజేసుకొన్నారు. నాయుడు మెడలు విరిచి భూమి అమ్మకంకు ఒప్పించారు. కాని కొనేదా తెవీ?

ధర్మారావు పట్నాయక్కు తదితర పెద్దలూ చాలా బలవంతం పెట్టడంచేతా, కాదు, కూడదని వేదిరించడం చేతా షాహుకారు చివరకు తనే భూములు కొనడానికి అంగీకరించాడు. అయితే ధర నిర్ణయంలో మాత్రం యింతమందీ అతని పట్టుదలకు అంగీకరించక తప్పింది కాదు.

చివరకు వ్యవహారం ఫైసల యేసరికి పాతి కెక రాల పల్లంలో పదిహే నెకరాలూ, పదిహే నెకరాల మెట్టలో పది యెకరాలూ మిగిలింది.

యేమైనా యీ చిలంతో యీ చీడ వదులు కుందని సంతోషించాడు. కాని నలభై యెకరాల ఆదాయంకు అలవాటు పడ్డ ఖర్చు యిరవై అయిదు యకరాల ఆదాయంలో సర్దుకోవటం నేర్చుకోవడానికి చాలా సంవత్సరాలు తీసుకుం టుందని నాయుడికి తెలియదు. అది తెలిసే సరికి అయితేనేం, తక్కిన యిద్దరు కూతుళ్ల పెళ్లిళ్లు చెయ్యటంవల్ల నైతేనేం మరొక అయిదు యెక రాల పల్లం. అంతే మెట్టా హరించుక పోయాయి. పైగా యే నోళ్లచేపొగడ బడుతుం డే వాడో ఆ నోళ్లచేతే తెగడబడుతున్నాడు.

తన ఆర్థికపరిస్థితిని గుర్తించడానికి నాయుడు యెంత నిరాకరిస్తూ వచ్చినా చివరకు తప్పింది కాదు. కీర్తి రక్షణా, సముపార్జనా వెనుకటిలా కాకపోతే అదే పోయెను, కనీసం ఏమాత్రం కూడా సాధ్యం కావటంలేదు.

అయితే అంతమాత్రాన నాయుడు గారు చేతులు ముడుచుక కూర్చున్నారని చెప్పడం కాదు. అతను చేయవలసిన ప్రయత్నం చేస్తూనే ఉండేవారు. ఆ స్వల్పాదాయంలోనే ఏటా కుమారు వందరూపాయలుకు తక్కువకాకుండా భగవత్కైంకర్యంకోసరం వినియోగిస్తుండేవారు. యే అజ్ఞాతకారణానికో అలిగిపోయిన గృహలక్ష్మి మళ్లా ఒకనాడు తప్పకుండా ప్రత్య క్షపడుతుం దని నాయుడిగారి నమ్మకం.

ఇప్పుడు నాయుడిగారింట, వెనుకటంతగా జీవహింస లేదు. అయినా వచ్చిపోయే చుట్టాలను సత్కరించే సందర్భంలోమాత్రం తప్పదు. వెనుకటిలా తెల్ల బియ్యం పొవలాదబ్బులూ స్వయంపాకాలు లేవు అయినా శ్రీ కూర్మం యాత్ర సందర్భంలో మాత్రం ఆ వారంరోజులూ ఏడెనిమిది పుట్ల ధాన్యం సెలవు తుంటాయి. ఇలాటివి ఇంకా చాలా ఉన్నాయి

అయితే యివి కీర్తిపోషణకే మాత్రం చాలవు. పై ఊర్లలో రచ్చరాతి సమా వేశాల్లోనాయుడు విషయం వచ్చే అనేవారు.

"యింకేం యెంకయ్య నాయుడు లేరా! ఇప్పుడంతాఅయిపోయింది. సూరయ్యనాయుడు (తండ్రి) హయాంలో నైతేనేం ఇతడు తలెత్తే సరికి తేం యెలా ఉండేది! అడగనోడిదే పాపం! 'అమ్మా తిండికి నూకల్లేవు!' - పట్టుక పోయా మాసెడు; 'బాబూ ఒంటికి బట్ట లేదు,—తీసుక పోయా గుడ్డలు; 'నాయుడుగారూ. ఇల్లు కట్టు కుంటాను'-'కొట్టుకపో ఆ చెట్టు'-అలాఉండేది ఇప్పుడా యావీలేదు, ఆ సిరీలేదు ఇతడికి డబ్బు మీద కాపెనం పుట్టిందీ, నోటితో లేదన కుండా చేత్తో లేదనడం ఆరంభించాడు. పట్టుకుంది. పెద్దమ్మవారు. అదిలగాయితూ వరసపెట్టి కొట్టింది. రావినాయుడు తనువు, మనిలమ్మ సావు-కూతుళ్ల పెళ్ళిళ్ళు. ఇప్పుడంతా అర్భక కూకున్నాడు ఏదోవుంది - పదో పదే నో యెకరాలు. అది యీ పంటకరువు రోజుల్లో తిండికే చాల్దు మరే బొద్ది ఒకరికి పెడితేనే లక్షీ వినిలుస్తుది. లేకపోతే నేకేం అచ్చొందేటి?

ప్రజలీ విధంగా అనుకునే లప్పుడు వెంకయ్య నాయుడి కథపూర్తిగా తెలిసి ఉన్న వాళ్ళకు మాత్రం "అయ్యో నిర్భాగ్యజాతకుడా!" అని జాలివేస్తుంది. కాని నిజానికి వెంకయ్యనాయుణ్ణి కనికరించ నక్కరలేదు అసలు వెంకయ్య నాయుడే అంటాడు—

"...... మీరు కనికరించి జాలిపడిన న్నుద్ధ రించ గల్రా? ఆ పరాత్పరుడు దయనూడాలే- ఉద్ధరించాలి. ఇంతకీ నా కిప్పుడే టయ్యింది. తిండానికి తిండి- కట్టడానికి గుడ్డా ఉండాని కిల్లా లేకపోలేదు గదరా! అయి కూడా లేక అడువులు బట్టిన మహానుభావు లెంతమంది లేరు! ఆళ్లకన్న మనం ఊడబొడిచినాంరా! అప లియన్నీ మన్తో వస్తాయిరా! మన్తోవొచ్చేది మాట—ఫలానానాడు ఫలానలాటోడు - అనే మాట. పౌరుషం యీయా (యావీ) లేని బ్రతుకు ఎంతుంటే ఎంత తింటేం?"

ఏదియే మైనా నాయుడు కీర్తికాముడు. కీర్తికాములు అమరజీవులు. అమరజీవులకు మానవ జీవితావసరాలైన ఆహారం బట్టా ఆస్తీయిటువంటి వాటి యందు గురిగాని లక్ష్యంగాని ఉండదు. కాని కళ్ళు తెరిచి చూచేవారికి ఒక్క విషయం మాత్రం బాధిస్తూ ఉంటుంది. ఈ కీర్తికాముడు తను బిడ్డలను వారి పితామహప్రపితామహుల కష్టార్జితమైన సంపదలనుండి వంచిస్తునందుకు ఆ దేవుడు వీరి కాముకత్వాన్ని ఏవిధంగా విచారిస్తాడా అని.

హరవిలాసము:

(18-పేజీ తరువాయి)

పురుషుడు దొరకనంతమాత్రాన తపస్సు చేయనా? పురుషమాత్రునికొఱకు శ్రమించు దానికి చెప్పిన ట్లిది తొందరపాటు గాని సమంజ సము కాదు. "మమాపి పూర్వాశ్రమసంచితం తపః" అనుదానినుండి 'ఏనును బ్రహ్మచారి'యని విపులీకరించి నన్నయ ననుకరించి పోయి (కొంత

తలంపు) యిట్లనుట కాళిదాసురచనలోని యందము పాడుచేయుటయేగాని సాధించినది కానరాదు. ఉద్భటు డిక్కడ తన గ్రంథమున విష్ణుమూర్తిని వరింపు మని సలహా నిచ్చెను. అది యింకను మేలు.

శ్రీనాథుడు : అనువాదము

"కంపేన మూర్ధ్నః శతపత్రయోనిం
వాచా హరిం, వృత్రహణం స్మితేన."
(కుమారసంభవము)

"గారవించెను విధి శిరఃకంపమునను
నాదరించె బ్రియోక్తుల నబ్జనాభు
మించు మందస్మితమున మన్నించె శక్రు
హరుడు గరుణించె సురల గటాక్షదృష్టి."
(భీమఖండము)

ఇదియు సందర్భానుసారముగ నన్వాను వాదము. హరవిలాసాదులలోని యనువాదము చిత్రమైనది. ఒక గ్రంథము నున్నదున్నట్లనుక రించినదిగాదు హరవిలాసము. కొని యొక భాగము యథామూలముగ నైనది. మరల కల్పన. తాను స్వతంత్రముగ బోవుచు సందర్భము నను సరించి యందమైన మాటలు సంస్కృతమునుండి తెచ్చి పొదుగుచు నందగించుట యాతని కవితకు లక్షణము. అట్టిరీతినే పెండ్లిసమయమున పర మేశ్వరు నొనర్చు ఆదరమును వర్ణించు పై శ్లోక మును భీమఖండములో దక్షారామమునకు తేరిన శంకరుడు సోపిన యాదరముగ సమన్వయించి అనువదించెను.

ఇట్లే దేవదారువనమునకు గౌరికి జెప్పక శివుడు పోయెనని హరవిలాసమున వివాహానంతర వృత్తాంతమును జెప్పుచు కుమారసంభవప్రథమ సర్గగతహిమవద్వర్ణన ననువదించెను అది యిది.

"మహిమండలమునకు మానదండము మేను
పూర్వాపరాబ్ధులు పొరుగుటెండ్లు."

ఇక్కడ పొరుగుటెండ్లు స్వతంత్రము. తెలుగు తనము తొడిదైన యీ మాట మిగిలిన పాదమున కంతకు స్వాతంత్ర్యము నర్పించి భాసించు చున్నది.

దూర్వాసు డింద్రుని శపించి యదృశ్యుడైన మీదట—

"యతిపతి శాపాతురులు
శతముఖున కసహ్యహృదయశల్యము లయ్యెన్
మతిదలప పూజ్యపూజా
వ్యతిక్రమము సర్వకార్యహారమనుగాదే!"

ఇదియే సందర్భశుద్ధి! ఎట్లనిన - అసలు కాళి దాసే ఒక భావమును సందర్భానుసారముగ ఉక్తి వైచిత్రి జూపి మరలమరల బ్రకటించును. అది

తెలిసిన యీ తద్భావని కనుక గ్గదా! వసిష్ఠుడు దిలీపునకుకి సంతానము కలుగకుండుటకు గార ణము దెల్పుచు కామధేనువును పూజింపకైతి వని యిట్లనెను: "ప్రతిబధ్నాతి హి శ్రేయః పూజ్య పూజావ్యతిక్రమః" అని. ఇదియే దుష్యంతుడు మాతలితో తిరిగి వచ్చునపుడు కాశ్యపాశ్రమము నకు పోవలె నను చు తేన"వ్యావతిక్రమణీయాని శ్రేయాంసి; తత్ప్రదక్షిణీకృత్య భగవన్తం గన్తు మిచ్ఛామి" అన్నాడు. దానికి సందర్భశుద్ధి మన శ్రీనాథుని కిక్కడ కలిగి అర్థాంతరన్యాస కర్తమైన చోట నతికినది. ఇట్టితని యనువాద ధోరణి బహుముఖమై యందగించబడియున్నది.

శ్రీ తాతా సుబ్బారాయ శాస్త్రులుగారు

(8-వ పేజీ తరువాయి)

పండితుడు ఆంధ్రసాహిత్య పరిషత్తు సభకు అధ్యక్షుడు వగట మీకు వింతగా ఉన్నది కాబో లును! ఈనైపు నన్ను తెలుగుపండితునిగా మనవా రంగీకరించరు; కాని మద్రాసునుండి తిరునల్వేలి వఱకును గల అంధ్రులందఱును నన్ను తెలుగు పండితునిగానే గ్రహింతురు. పరిషత్తు మద్రా సులో నున్నపుడు- సాధారణముగా మహాసభలు దక్షిణమునసే జరుగుచుండినవి. చాల సభలకు నేను హాజరగుటయు, పరిషత్తువారి కార్యకలా పములనుగూర్చి ఉపన్యాసము లిచ్చుటయు జరుగు చుండినవి' అని తెలిపిరి. శ్రీ శాస్త్రులవారి అధ్యక్షోపన్యాసము ఆంధ్రభాషా వాఙ్మయ ముల లోటుపాటులను వెల్లడించి, పరిశోధకులకు ఒక ఉత్తేజమును గలిగించినది. శ్రీ శాస్త్రులవారి యుపన్యాసము చిత్తుప్రతిని నేనును, శ్రీ జమ్ముల మడక మాధవరామశర్మగారును సాపు ప్రతిని తయారుచేయవలసి వచ్చినది. అప్పుడాయన 'మీరు వ్రాతలో అర్ధబిందువులను గాని, శకట రేఫములనుగాని ఉపయోగించవద్దు; నేను శిష్ట వ్యావహారికభాషావాది నను సంగతిని మరువ వద్దు' అని హెచ్చరించిరి. కాని ఉపన్యాసపు అచ్చు ప్రతి చేతిలోనికి రాగానే, మా శ్రమ వృథా యైనదని యనుకొంటిని. అఱసున్నలు ఒండితాలు ఉండవలసిన చోట్ల నియతముగా పాటింపబడినవి. దానికి నే నాశ్చర్యపడి పరి షత్కార్యదర్శులు శ్రీ కిలాంబి రాఘవా చార్యులుగారిని 'అయ్యా! మీకు పంపిన ఉప

అది మంచిది
అది హాయినిచ్చును
అది పూతినాశిని
అది క్రిమినిర్మూలిని
అది విషసంబంధమైనది కాదు
అది మచ్చలుపడనియ్యదు
అది తినివెయ్యదు
అది ఇటియాల్



తయారించువారు:
ది మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్,
మల్లేశ్వరం, బెంగుళూరు.

విక్రయ ప్రతినిధులు: బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్,
పోస్ట్ బాక్స్ నెం. 63, మదరాసు.

BZ 2376